పత్రికా ప్రకటన

## అందరి సలహాలతోనే దృక్పథ ప్రణాళిక తయారు

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

**విఎంఆర్డిఏ, జనవరి 2 :** విఎంఆర్డిఏ దృక్పథ ప్రణాళిక తయారుచేసేటప్పుడు అన్ని శాఖల సలహాలను , సూచనలను పరిగణనలోనికి తీసుకునే దృక్పథ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు తెలిపారు. గురువారం విఎంఆర్డిఏ కార్యలయం లో దృక్పథ ప్రణాళిక లైన్ డెపార్ట్మెంట్స్ తో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దృక్పథ ప్రణాళిక నోటిపై చేసిన నుండి నెల రోజుల పాటు పబ్లిక్ డొమైన్ నందు ఉంచడమే కాక విస్తృతంగ ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు, అధికారులు, మేధావులు, ప్రజాప్రతినిధులు తమ సలహాలను, సూచనలను నిర్మాణాత్మకంగా తెలియజేయాలని కోరారు. తొలుత దృక్పథ ప్రణాళిక పై పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమం లో పోలీసు కమిషనర్ ఆర్.కె.మీణా మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ నందు విపత్తుల నిర్వహణను కూడా దృష్టి లో పెతూకోవాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ నీటి సరఫరా, పరిశుధ్యం, రవాణా, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యతనివ్వలన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి సెల్వమ్ మాట్లాడుతూ ఏకొ టూరిజం , బయో డైవర్సిటీ తదితర అంశాలను దృష్టి లో ఉంచుకోవాలన్నారు. ఎయిర్పోర్టు డైరెక్టర్ రాజ్ కిశోర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్టు అభివృద్ధి, వాణిజ్య, తదితర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఏ.యు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణ మోహన్ మాట్లాడుతూ యువతను దృష్టి లో పెట్టుకొని విద్యా వ్యవస్థల ఏర్పాటు పై దృష్టి సారించాలన్నారు.

ఈ కార్యక్రమం లో పలు శాఖల నుండి అధికారులు హాజరై తమ సలహాలను అందించగ కమిషనర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ అందరి సలహాలను, రికార్డు చేశామని వాటిని డ్రాఫ్ట్ ప్లాన్ నందు పొందుపరుస్తామని తెలిపారు.

జారీ: పి. ఆర్.ఓ, విఎంఆర్డిఏ